క్లుప్తంగా

పండ్లు, బ్రెడ్డు పంపిణీ



ఆత్మకూర్: నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు, పాలు పంపిణీ చేశఋూరు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, పరమేష్, శ్రీను, రహ్మతుల్లా, తులసీరాజ్‌యాదవ్, గంగాధర్, వెంకటన్న, జుబేర్, అక్బర్, శంషీర్ తదితరులు ఉన్నారు.

ఎంపీఓగా శ్రీనివాసరావు



పీపనగండ్ల: మండల పంచాయతీ అధికారిగా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మహేశ్వరం మండలంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై వీపనగండ్ల మండలానికి వచ్చారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మినహాయింపు ఇవ్వాలి



వనపర్తి టౌన్: 60 ఏళ్ల వయస్సు నిండిన ఉపాధ్యాయులను ఎన్నికల విధులకు నియమించొద్దని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ వరప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి బౌద్ధారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. అనారోగ్య కారణాలు, చంటి పిల్లల తల్లులైన ఉపాధ్యాయునిలకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతిపత్రంలో కోరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు చెన్న పద్మ, ఘనపురం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



ఖిల్లాఘనపురం: మనం చేసే రక్తదానం మరో వ్యక్తి ప్రాణాన్ని కాపాడుతుందని ఎంపీడీఓ విజయ్‌కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి అహ్మద్, తహసీల్దార్ పాండునాయక్, ఎస్ఐ శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో మొత్తం 30 మంది రక్తదానం చేశారు

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ



వీపనగండ్ల: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పసిపిల్లల్లో తక్కువ బరువు ఉన్నవారిని గుర్తించి అదనపు పౌష్టికాహారం అందించి వారు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. బుధవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో విలేజ్‌హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భాన్ని పురస్కరించుకొని చిన్నారుల బరువులు కొలిచారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించి పసిపల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణబాయ్, సువర్ణ, కమల, మహేశ్వరి, ఎల్లమ్మ, కృష్ణమ్మ, మాధవి, పారిజాత, చంద్రకళ, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

కవులతోనే సమాజంలో చైతన్యం

వనపర్తి టౌన్: నాటి నుంచి నేటి వరకు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అరాచకాలను అరికట్టేందుకు, ప్రజలను మేల్కొపేందుకు కవులు ఎంతో కృషి చేశారని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వట్టికోట ఆళ్వారుస్వామి 108వ, గూడ అంజయ్య 68వ జయంతిలను టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ మేరకు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, గంధం నాగరాజు, మండ్ల దేవన్న నాయుడు, బాలస్వామి నాయుడు, తగవుల వెంకటస్వామి, బండలయ్య, బాలేమియా, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు అతిక్రమించొద్దు



ఆత్మకూర్‌లో వాహనం తనిఖీ చేస్తున్న సీఐ రత్నం, ఎస్ నరేందర్

ఆత్మకూర్: ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో సీఐ కేఎస్ రత్నం, ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో స్పెషల్ బెటాలియన్ పోలీసులు బుధవారం స్థానిక గాంధీచౌక్, చెరువు కట్ట వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు, డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. వాహనాల్లో నగదు తరలింపు, హెల్మెట్లు, ఆర్సీ, లైసెన్సు పరిశీలించారు. ఎన్నికల నియమావళి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. నగదుకు సంబంధించిన ధృవపత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

అమరచింత: అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆదేశాలతో గ్రామాలు, పట్టణాల్లో ఐటీబీపీ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామని సీఐ రత్నం తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ప్రధాన రహదారుల వెంట పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికలను శాంతియుత వాతవారణంలో నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ముమ్మరం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జగన్మోహన్, ఏఎస్ఐ జమీరుద్దీన్ పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో బుధవారం ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ పోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించడం, స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూసేందుకుగాను ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో స్థానిక పోలీసులతో పాటు 32 మంది సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ పోర్సుతో ఫ్లాగ్ మార్చు నిర్వహించామరు.

మద్యం సీజ్: కేసు నమోదు

కొత్తకోట రూరల్: ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. మండలంలోని కానాయపల్లిలో గ్రామానికి చెందిన మహేందర్ కిరాణం షాపులో మద్యం విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. దీంతో షాపులో నిల్వ ఉంచిన రూ.5,600 విలువ గల మద్యాన్ని సీజ్ చేయడంతో పాటు మహేందర్‌ను, ఉప్పరి కొండన్న అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తుండగా దాడి చేసి రూ.3,800 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

9 లీటర్ల మద్యం పట్టివేత

వీపనగండ్ల: మండల కేంద్రంలో బుధవారం అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవిప్రకాష్ తెలిపారు. చిన్నికృష్ణ, వెంకన్‌గౌడ్ నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయిస్తుండగా వారి నుంచి 9.6 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



ఖిల్లాఘనపురంలో..



కానాయపల్లిలో ..



అమరచింతలో..

గిరిజన సంస్కృతిని కాపాడుదాం



మాట్లాడుతున్న బాల్యనాయక్

పాన్‌గల్: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగు కాకుండా వాటిని ప్రభుత్వం కాపాడాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో ఈనెల 21న నిర్వహించే తులసి భవాని పండుగ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై గిరిజనులు సాంప్రదాయ దుస్తులు ధరించి ర్యాలీ అనంతరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ కనుమరుగువుతున్న గిరిజన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజనుల సంస్కృతి, ఆచారాలతో నిర్వహించుకునే తులసి భవాని (పోచమ్మ) పండుగను అందరూ కలిసి కట్టుగా జరుపుకోవాన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను విస్మరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తండాలకు రావాల్సిన నిధులను కేటాయించి మౌలిక వసతులను కల్పించాలని కోరారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, గిరిజనులకు మూడెకరాల భూ పంపిణీ, తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు వంటి సమస్యల పరిష్కారానికి, తండాల సమగ్ర అభివృద్ధికి ఐకమత్యంతో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు ఎన్నికల సమయంలో హామీలు ఇస్తూ అ తర్వాత వాటిని విస్మరిస్తున్నారని, ఈ ఎన్నికలల్లో తండాల సమస్యలు పరిష్కరించే వారికే ఓటు వేయాలని సూచించారు. అనంతరం తండా సర్పంచ్ శాంతమ్మను సన్మానించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమ్‌నాథ్‌నాయక్, బాబునాయక్, బాలునాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బిల్యానాయక్, బాలునాయక్, చిట్టెమ్మ, నీలమ్మ, సోమ్లానాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు



ఆత్మకూర్: మండలంలోని మూలమళ్లలో పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం వేలాది మంది భక్తుల సమక్షంలో పాండురంగస్వామి, రుక్మిణీమాత కల్యాణం కనులపండువగా నిర్వహించారు. అలాగే స్వామివారి ఆభరణాల ఊరేగింపు, పల్లకీసేవ, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అలాగే గురువారం స్వామివారి రథోత్సవం, మహామంగళహారతి, ప్రసాద వితరణ, ఇతర పూజా కార్యక్రమాలను చేపడుతున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్‌జోషి, నిర్వాహకులు కోరారు.

ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి



ఎండిన పంటలను పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వీపనగండ్ల: ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు నీరు అందక ఎండిపోయాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు.. తూంకుంట, సంపత్‌రావుపల్లి, సింగవరం, మొగిలిపురం, కొండూరు తదితర గ్రామాల్లో జూరాల ఎడమ కాల్వ కింద రైతులు సాగుచేసిన వేరుశనగ, వరి, కంది, మినుము పంటలు పూర్తిగా ఎండిపోయాయని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఎండిన పంటకు ఎకరాకు రూ.30 వేల పరిహారాన్ని చెల్లించాలని ఆయన కోరారు. పలు గ్రామాల్లోని రైతులు వెంకటస్వామి, రాజు, దస్తగిరి, నాగేష్, వెంకటయ్య, ఎల్లమ్మ, వెంకటమ్మ, రాఘవేంద్ర, శ్రీకాంత్, పెద్దయ్య, శేఖర్ తదితరులు ఎండిన పంటల వల్ల రూ.వేలు నష్టపోయారని వాపోయారు. ఒకవైపు నీరు లేక పంటలు ఎండిపోతుంటే పెబ్బేరు సమీపంలోని డిస్ట్రిబ్యూటర్ 19 ద్వారా నీరు వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. కార్యక్రమంలో సంగినేనిపల్లి సర్పంచ్ మౌలాలి, మండల రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, రాంచంద్రయ్యగౌడ్, నిరంజన్, వెంకటస్వామి, రాజు, ఈదన్న పాల్గొన్నారు.

కాల్వలకు సాగునీరు విడుదల చేయాలి

పాన్‌గల్: మండలంలోని వివిధ గ్రామాల గుండా ప్రవహిస్తున్న కేఎల్ఐ కాల్వకు సాగునీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాకం బాలస్వామి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కొన్ని రోజులుగా కాల్వల ద్వారా సాగునీరు నిలిచిపోవడంతో కాల్వలపై ఆధారపడి పంటలను సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చేతికందే దశలో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని కొన్ని రోజుల పాటు సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన కోరారు. లేకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఎన్నికల సన్నాహక సమావేశం

పెబ్బేరు రూరల్: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జై భీం స్వచ్ఛంద సేవా సంస్థ మందిరంలో ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి బీఎస్పీ అభ్యర్థి ఎన్ చెన్నరాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రకటించిన బహుజన భరోసా ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బహుజన రమేష్, నాయకులు కుంటి మధు, శివ, నితీష్, భగవంతు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి



పెబ్బేరు రూరల్: వనపర్తిలో నవంబర్ 5న నిర్వహించే గౌడల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి పెబ్బేరు మండలంలోని గౌడలు తరలిరావాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఆయన బుధవారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, వెంకటయ్యగౌడ్ తదితరులతో కలిసి శ్రీరంగాపురం, పెబ్బేరు మండలంలోని వెంకటాపూర్, కంచిరావుపల్లి, తోమాలపల్లి, యాపర్లలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్‌గౌడ్, బస్వరాజుగౌడ్, వెంకటయ్యగౌడ్, భగవంత్‌గౌడ్, రవీందర్‌గౌడ్, బాల్‌రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే పార్టీలో చేరికలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు

కొత్తకోట: మున్సిపాలిటీలోని 5వ వార్డు బీజేపీ కౌన్సిలర్ సంధ్య, ఆమె భర్త మన్యంయాదవ్ బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుకేశి ఆధ్వర్యంలో వార్డుకు చెందిన బీజేపీ కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురంలో గల అభయ ఆంజనేయస్వామి ఆలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయన సతీమణి ఆల మంజుల, కూతురు ప్రీతితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ఆలయంలో పూజలు చేసిన అనంతరం ప్రచారాన్ని మొదలు పెట్టారు. అంతే కాకుండా సీఎం కేసీఆర్ 2009 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసేటప్పుడు కూతురు కవిత ఇక్కడ వచ్చి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇక్కడి నుండే ప్రచారాన్ని మొదలుపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 6న దేవరకద్రలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందని, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం అక్కడి నుండి భూత్పూర్ మండలం తాడిపర్తిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మెన్ చెన్నకేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు వాసుదేవారెడ్డి, ఆకుల శ్రీనివాసులు, అల్లబాషా, భీంరెడ్డి, కొండారెడ్డి, గాడీల ప్రశాంత్, హరిచంద్రారెడ్డి, లక్ష్మీరెడ్డి, కె.శ్రీనివాస్‌జీ, శాంతిరాజ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెబ్బేరు రూరల్: మండలంలోని బూడ్డిపాడుకు చెందిన చల్లా నాగేంద్రమ్మ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్‌తో కలిసి బుధవారం గ్రామంలో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి, కిరణ్, పెంటన్న, రోహిత్, దిలీప్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



చిన్నంబావి మండలంలో జూపల్లి కృష్ణారావు



పాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట రూరల్: దేవరకద్ర ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎమ్మార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తామన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ కుటుంబానికే మేలు జరిగిందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు నిలువునా మోసపోయారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన 100మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జీఎమ్మార్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు గ్రామానికి వస్తున్న జీఎమ్మార్‌కు స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి డప్పులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రావుల జితేందర్‌నాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బోయేజ్, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, వాకిటి బాలరాజు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మండలంలోని ముమ్మళ్లపల్లి, అమడబాకులలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కృష్ణయ్య, శంకర్‌తో పాటు పలువురు కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సత్యారెడ్డి, రంగారెడ్డి, బసిరెడ్డి, బాలరాజు, మోహన్‌గౌడ్, అబ్దుల్లా, వెంకటయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి: ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయన మండలంలోని గూడెం, బెక్కెం, అమ్మాయిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, కళ్యాణ్‌రావు, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, బీచ్‌పల్లియాదవ్, కృష్ణప్రసాద్‌యాదవ్, సర్పంచ్ రంజిత్‌కుమార్, తేజారెడ్డి, రాజుకుమార్, సుధాకర్‌నాయుడు, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

'అవినీతి పాలన అంతం చేసేందుకు'



మాట్లాడుతున్న మేఘారెడ్డి

ఖిల్లాఘనపురం: నియోజకవర్గంలో కొనసాగుతున్న అవినీతి పాలనను అంతం చేసేందుకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, పెద్ద జీతగాడిలా పనిచేస్తానని కాంగ్రెస్ నాయకుడు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ వెంకట్రావు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మానాజీపేట సర్పంచ్ సతీష్‌కుమార్, ఉప సర్పంచ్ వెంకటేష్, తిర్మలాయపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, వెంకటాంపల్లి మాజీ సర్పంచ్ రామాంజనేయులు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మదన్‌మోహన్, ఖిల్లాఘనపురం, మామిడిమాడ, తిర్మలాయపల్లి తదితర గ్రామాలకు చెందిన సుమారు 500 మంది మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీ గల పాలన కోసం ప్రతి ఒక్కరూ దీవించాలని కోరారు. 2009 ఎన్నికల్లో కొల్లాపూర్‌లో డిపాజిట్ కోల్పోయిన వ్యక్తి నేడు వనపర్తిలో తన కంటే పెద్ద నాయకుడు లేడని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పాలు పోసి పెంచిన ప్రజలు, నాయకులను ఆయన పామై కాటువేస్తున్నాడని చెప్పారు. నియోజకవర్గంలో ఎంతో మంచి పేరున్న ఓ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో చేరడంతో ఉన్న విలువ కాస్త పోయిందన్నారు.

బిల్లులు రాకుండా అడ్డుకున్నారు

రాత్రి, పగలు కష్టపడి ఖిల్లాఘనపురం మండలానికి కాలువలు తవ్వి సాగునీరు తీసుకొస్తే అందుకు సంబంధించిన బిల్లులు కూడా రాకుండా చేసిన మంత్రిని సాగనంపాలని పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ పరిశీలకులు లక్ష్మీమంజుల, చంద్రశేఖర్‌రెడ్డి సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రవీందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, చీకరుచెట్టు తండా సర్పంచు రాధాకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, సత్యశీలారెడ్డి, శంకర్‌ప్రసాద్, సతీష్‌యాదవ్, రామకృష్ణారెడ్డి, లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: బహుజన్ సమాజ్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎం పాండురంగ బీఎస్పీకి రాజీనామా చేసి బుధవారం మక్తల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రహ్మతుల్లా, తులసీరాజ్ యాదవ్, గంగాధర్, శంషీర్ తదితరులు ఉన్నారు.

ఆలయ భూములు మింగిన వారికి గుణపాఠం

వీపనగండ్ల: అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని బ్యాంకులను లూటీ చేయడంతో పాటు ఆలయ భూములను కబ్జా చేయాలని చూసిన నాయకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గతంలో అధికారాన్ని వెలగబెట్టిన కొందరు నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని హితువు పలికారు. ముఖ్యమంత్రి సహకారంతో సింగోటం, గోపాల్‌దిన్నె లింక్ కాల్వకు నిధులు మంజూరు చేయించామని, రోడ్లు, కాల్వల నిర్మాణానికి కృషి చేశామన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం, నర్సింహాస్వామి ఆలయ అభివృద్ధి, గోవర్ధనగిరికి డబుల్ బీటీ రోడ్డు పూర్తి చేయించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ రామన్‌గౌడ్, తారాసింగ్, అభిలాష్‌రావు, భాస్కర్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, సత్యనారాయణగౌడ్, కరుణాకర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, తేజారెడ్డి, సురేష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, సాయిరాం, సురేందర్‌రెడ్డి, సాయిబాబా పాల్గొన్నారు.

చిన్నంబావి: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటవుతుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయమ్మ అన్నారు. మండలంలోని వెలుగొండలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ చేరడంతో వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, చిన్నారెడ్డి, గూడెం వెంకట్‌రెడ్డి, శరత్‌రెడ్డి, రాజునాయుడు, గోపి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ సమగ్ర అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎల్లేని సుధాకర్‌రావు

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలని కొల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు కోరారు. బుధవారం మండలంలోని బహదూర్‌గూడెం, అన్నారం, అన్నారంతండాల్లో నిర్వహించిన పరివర్తన్ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటికే నియోజకవర్గానికి జాతీయ రహదారి, సోమశిల–సిద్దేశ్వరం బ్రిడ్జిని సాధించామన్నారు. ఈ ఎన్నికలల్లో బీజేపీకి అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం, రవాణా, ఉపాధి వంటి రంగాలను నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తయారు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని చింతకుంటకు చెందిన పలువురు బీజేపీలో చేరగా.. వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రోజారమణి, అన్వేష్, రమేష్, నాగరాజునాయుడు, శివరాంయాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం సాధిస్తాం

ఆత్మకూర్: మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిని చూసి మరోమారు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బుధవారం మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంతో పాటు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేసారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారుశ్రీను, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ శివరంజని, విండో అధ్యక్షులు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: అభివృద్ధిని చూసి మరోసారి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష అన్నారు. బుధవారం మండలంలోని రుక్కన్నపల్లి, సల్కెలాపురం గ్రామాల్లో మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ గాయత్రి

రైతు బిడ్డను గెలిపిద్దాం

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని కిష్టగిరి, నాచహళ్లి గ్రామాల్లో బుధవారం ఉదయం మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న నమ్మకంతో అనుక్షణం తపన పడే రైతు బిడ్డ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలింపించాలని కోరారు. కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, వెంకట్రావు, రఘువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ ధర్మనాయక్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, అక్కల జ్యోతి, నరసింహ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.